


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 10 ఆగస్టు 2025 పేజీలు 04

సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా

## ప్రభుత్వం అడుగులు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్,రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ

మిగితా 2 లో

ఆదివాసీల అభివృద్ధి కోసం

## నిరంతరం కృషి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



8లో

గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు

# అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు

- ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి.. ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి
- జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



సోలార్ విద్యుత్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు,ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్‌కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్‌లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్‌కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. (మిగితా. 2 లో )

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో

## సౌర ఫలకాలు ఏర్పాటు

- ఉపముఖ్యమంత్రి, ఫైనాన్స్, ప్లానింగ్, ఎనర్జీ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేయనున్నట్టు ఉపముఖ్యమంత్రి, ఫైనాన్స్, ప్లానింగ్, ఎనర్జీ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లాల వారీగా ప్రభుత్వ భవనాల వివరాలు, నెలవారీ విద్యుత్ వినియోగం, బిల్లులను వారంలోగా సమర్పించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాఖ భవనాలపై కూడా సౌర ఫలకాలు అమర్చనున్నట్టు ఉపముఖ్య మంత్రి వెల్లడించారు.





జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, టీజీ రెడ్ కో ఎండి ఎల్. శ్రీనివాస్, ఏపిడి నాగవర్ధన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కోతులకు ఆహారమే

## కరువాయనే...

**తలమడుగు ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్:**

హిందూ ప్రజలంతా ఆంజనేయ స్వామిగా ఆరాధించే కోతులకే ఆహారం దొరకక తల్లడిల్లుతున్న ఘటన మండలంలో చోటుచేస్తుంది. తలమడుగు



మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ సందర్భంగా అంబేద్కర్, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి ఆ విగ్రహాల దగ్గర కొబ్బరికాయలను కొట్టి వాటితో పాటు తినుబండారాలను పెట్టడం జరిగింది. ఆదివాసీలు కార్యక్రమం ముగించుకొని వెళ్లగా సూర్య పత్రిక ఫోటోగ్రాఫర్ కి హృదయాలకు హత్తుకు పోయే ఓ బాధాకరమైన చిత్రం క్యాప్చర్ అయ్యింది. ( మిగితా...2 లో )

## అటవీ సిబ్బందిపై దాడి చేసిన 35 మందిపై కేసు నమోదు : ఎస్పై అనూష

**జన్నారం, ఆగస్ట్ 09, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం అటవీ డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ పరిధిలోగల కవ్వాల్ సెక్షన్ లోని కంపార్ట్మెంట్ నెంబర్ 249 సోనాపూర్ తండా బీట్ లో అక్రమంగా ఆసిఫాబాద్ జిల్లా జైనూర్, సిర్పూర్ (యు) మండలాలకు చెందిన ఆదివాసీలు శుక్రవారం సాయంత్రం అటవీ సిబ్బందిపై దాడి చేశారని ఇందన్ పల్లి రేంజ్ ఆఫీసర్ గడిపల్లి శ్రీధర చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా 35 మంది ఆదివాసీలు సీడం మోతిరామ్ నాయకత్వంలో గ్రామస్తులు గుడిసెలు వేసుకోవడాన్ని అడ్డుకున్న అటవీ సిబ్బందిపై కట్టెలతో, కారంపొడితో దాడి చేయగా సెక్షన్ ఆఫీసర్ రాజేందర్, బీట్ ఆఫీసర్ సంతోష్ లు గాయపడ్డారని ఆమె తెలిపారు. దాడి చేసిన 35 మందిపై 163/2025 కింద కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై చేయి చేసుకోవడం చట్టరీత్యా నేరం అవుతుందని, అమాయకులైన గ్రామస్తులను రెచ్చగొట్టి అధికారులపై ఉసిగొల్పడం సరైన పద్ధతి కాదన్నారు.



అరెస్ట్ చేస్తున్న పోలీసులు

ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను

## భావితరాలకు అందించాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉట్నూర్ కొమరం భీమ్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అధికారిక వేడుకలలో ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్.పి. అఖిల్ మహాజన్,ఎ.ఎస్.పి. కాజల్ సింగ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీలతో కలిసి హాజరై కొమురం భీమ్ విగ్రహం వద్ద సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.



మిగితా 2 లో

"గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు

# అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు

- ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి.. ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి
- జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్

**మొదటి పేజీ తరువాయి...**

సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్‌కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారంలోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయి వాటి వివరాలు సైతం పంపాలని



కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసింది ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్‌లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్.సీఎండీలు, ఆర్ఈడిసిఓవిపి &ఎండిని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవిడ్ పాల్గొన్నారు.

సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా

# ప్రభుత్వం అడుగులు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మొదటి పేజీ తరువాయి...**

రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజుల లోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17 వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాలలోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను

# భావితరాలకు అందించాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ ప్రసిద్ధి పొందయని, దేశంలో ఆదివాసీల సంస్కృతి చాలా గొప్పదని, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని తెలిపారు. వ్యవసాయ సాగులో ఒకే పంట కాకుండా పంట మార్పిడి విధానాన్ని పాటిస్తూ పంటల సాగు చేయాలని, ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా ప్రతి పి వి టి జి గిరిజనులకు, ఒంటరి మహిళలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సాగునీటి సమస్యలు లేకుండా బాధ్యత తీసుకుంటామని, అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో బోధనను ప్రవేశపెట్టడం జరిగిందని, తద్వారా విద్యార్థులు జేఈఈ మెయిన్స్, ఐ ఐ టి వంటి మరెన్నో ఉన్నత రంగాలలో రాణించేందుకు సులువుగా ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా 180 అంబులెన్స్ లను పి.వి.టి.జి. గ్రామాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, రోడ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. గిరిజన గ్రామాలలో గుట్కాలు, మద్యపానం నిషేధించే విధంగా సహకరించాలని ప్రజలను కోరారు.

ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు మరువలేనివని, ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని, వీటిని భావితరాలకు గుర్తుండే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా విద్య, వైద్యం, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా పి.వి.టి.జి గిరిజనులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీల సంప్రదాయ బద్ధమైన పూజలు, గుస్సాడీ నృత్యాలు, డోలు వాయిద్యాలతో కొమురం భీం ప్రాంగణం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో ఎ. పి. ఓ.(పి.వి.టి.జి.) మెస్రం మనోహ, పేసా కోఆర్డినేటర్ వసంత్ రావు, సర్ మేడిలు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :** ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం 31వ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా గిరిజన అభివృద్ధి రమాదేవి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆదివాసి, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయని, వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని తెలిపారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన కొమురం భీమ్ పూర్తిగా ఆదివాసీలు ముందుకు సాగాలని అన్నారు. ఆకాంక్షిత బ్లాక్ క్రింద ఎంపికైన జిల్లాలోని తిర్యాణి మండలం 2 సార్లు జాతీయస్థాయి అవార్డు పొందిందని, సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జాతీయస్థాయిలో అవార్డు పొందడం అధికారుల సమన్వయంతో సాధ్యపడిందని అన్నారు. జీ. ఓ. నం. 49 రద్దు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, ఆదివాసీల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి, గిరిజన ప్రాంతాలలో రక్తహీనత నివారణ కోసం పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, విద్యాభివృద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు నిర్మించి గిరిజనుల పిల్లలకు గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాకు నూతన వసతి గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. వైద్య అభివృద్ధి కోసం నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి యువత విద్యాభివృద్ధి కోసం ముందుకు రావాలని, గిరిజనుల పిల్లలు పాఠశాలకు వచ్చి చదువుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ ఆదివాసీలకు



పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆదివాసీల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అంతకుముందు జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌక్ వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కొమురం భీమ్ చౌక్ వద్ద భీమ్ విగ్రహానికి పూలమాల వేసి, గుస్సాడీ నృత్యాలతో, డప్పు చప్పుళ్ళ మధ్య ఆదివాసి భవన్ కు చేరుకున్నారు. ఆదివాసి జండాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు ఆదివాసీ గీతాలపై చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, అటవీ డివిజన్ అధికారి దేవిదాస్, గోండ్వానా మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు అర్జు, జి..సి.డి.ఓ. శకుంతల, గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, ఎ.సి.ఎం.ఓ. ఉద్ధవ్, జిల్లాలోని 9 ఆదివాసి సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## కొమురంభీమ్ పోరుగడ్డలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన ఆత్రం సుగుణక్క

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్ :** మండలం,లోని జోడేఘాట్‌లో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఉత్సాహంగా,వైభవంగా నిర్వహించారు. మొత్తం 12 పోరుగ్రామాల ఆదివాసీ ప్రజలు సంస్కృతీ సంప్రదాయాలతో ఈ వేడుకను జరుపుకున్నారు. ఈ వేడుకకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క,మాజీ ఎంపీ సోయం బాపూరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి కుమ్రంభీం మనుమడు సోనేరావుతో పాటు పలువురు ఆదివాసి పెద్దలు,గుస్సాడిలు,సాంప్రదాయ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. కుమురంభీమ్ విగ్రహం, సమాధి వద్ద సాంప్రదాయ పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సుగుణక్క మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు, సంప్రదాయాల పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆదివాసీ సమాజం మన దేశ చరిత్రలో, సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. వారి భూమి,అటవి హక్కులు, జీవన విధానం కాపాడటం మనందరి బాధ్యత. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ఆదివాసీ ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పలు సంక్షేమ పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఆదివాసులు



అభివృద్ధి చెందాలని నిర్ణయించి ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గుర్తించడం జరిగింది. భారత రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ చట్టాలపై అవగాహన కల్పించడానికి ఆదివాసి దినోత్సవం ఒక వేదిక కావాలన్నారు. జల్.. జంగల్..జమీన్ కోసం పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన కొమరంభీమ్ ఆశయాన్ని, భూమి బుక్తి విముక్తి కోసం పోరాటం చేసి అసువులు బాసిన ఇంద్రవెల్లి అమర వీరులు మరియు బిర్సాముండా, రాంజీ గోండ్, సమ్మక్క సారక్క త్యాగలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరోసారి గుర్తించి ఆదివాసీల హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యాదక్షులు పెంధోర్ రాజేశ్వర్, ముఖ్య అతిథులు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణక్క, విశిష్ట అదితి కుమ్ర సోనేరావు,ఆదితులు అమరాజ్, సెల్విన్,నాయకులు అబ్దుల్ కలాం,కోవా ఇంద్ర,యశోద,విజయ,సుజయిత్ ఖాన్,మండడి లింగు,మహ్మద్,సునీల్,సంతోష్,గోవింద్,ప్రభుత్వ గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాలు మోతిరం, ఉపాధ్యాలు మానిక్ రావు, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మార్లవాయి హైమన్ డార్ఫ్ గ్రామస్థులు వెంకటేశ్వరావు,కొద్దు,లింగు,గణపతి,పన్నెండు గ్రామ పటేల్, దేవారి తదితరులు పాల్గొన్నారు.

## కోతులకు ఆహారమే కరువాయనే...



మొదటి పేజీ తరువాయి..

ఆ చిత్రం ఏంటో కాదు విగ్రహాల దగ్గర పెట్టినటువంటి పళ్ళు ఫలహారాలను తినుబండారాలను చూసిన కోతులు అక్కడికి చేరుకొని ఆ వస్తువులను ఎంతో ఆనందం ఆడుతూ పాడుతూ వాటి ఆకలిని తీర్చుకున్నాయి. మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాలలో కూడా కోతుల బెడత ఎక్కువ ఉన్న సంగతి తెలిసిందే. మండలంలో కోతుల బెడత ఉందని కొన్ని గ్రామాలలో వాటిని బోన్ లో పట్టి అడవిలో వదిలేసిన రోజు కూడా ఉన్నాయి. కోతులతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది ఆహారం దొరకక కోతులు సైతం ఇబ్బంది పడుతున్న ఇలాంటి మనసుకు హత్తుకుపోయే సంఘటనలు చూస్తున్నాం. అధికారులు ఇప్పటికైనా స్పందించి కోతులకు ఆహారం దొరికే ప్రాంతాలకు జాగ్రత్తగా తీసుకువెళ్లి వదిలితే బావుంటుందని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వాటిని తీసుకువెళ్లడానికి స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# ఆదివాసి సంస్కృతిని భావితరాలకు అందిద్దాం..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఆగస్టు 09, సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఎంతో గొప్పతనం కలిగిన సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్, ఆదివాసి సంఘాల నాయకులకు గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గిరిజనులకు విద్య, వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం



పాఠశాలలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలు కల్పించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, గిరిజన యువత పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి. శనివారం రోజున రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని బాలికలు జిల్లా కలెక్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**సారంగాపూర్, ఆగస్టు 10, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వైకుంఠాపూర్ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు.జెండా ఆవిష్కరణ చేసి ఆదివాసిల పరిరక్షణ కొరకు కృషిచేసిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో సాయన్న,వెంకటేష్,చిన్నయ్య, భోజన్న,శివన్న,సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరగొండ,ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్:** భీంపూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జల్ జంగల్ జమీన్ నినాద సృష్టికర్త ఆయన కొమరం



విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసి చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలను చూసి వారికి నోటుబుక్కులను పంపిణీ చేశారు. అనంతరం ప్రపంచాది వాసి సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమిష్టి జీవన పద్ధతులు పరస్పర సహకారం నిష్కరమైన జీవితాలకు సాక్షాలే ఆదివాసిలని అన్నారు.ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసమే ఆదివాసి దినోత్సవం జరుపుకోవాలని అన్నారు.గుడాలను గ్రామపంచాయతీలు ఏర్పడి చేసిన ఘనత కేసిఆర్‌దేనని తెలియజేశారు.గుస్సాడి పండుగలను గుర్తించి వారికి ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు అందించిన ఘనత కెసిఆర్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ఆదివాసి నాయకులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ

**మంచిర్యాల టౌన్, ఆగష్టు 9,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాస ప్రాంగణంలో క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ఉద్యమ జెండాను పట్టణ అధ్యక్షులు తూముల నరేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి మాట్లాడుతూ 1942 ఆగస్టు 8 న



బొంబాయిలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుండి తరిమి కొట్టాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉ ద ్ య వ ా ని ్న ప్రారంభించారన్నారు.క్విట్ ఇండియా ఉద్యమానికి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్,మౌలానా ఆజాద్, జవహర్లాల్ నెహ్రూలు నాయకత్వం వహించారన్నారు.స్వతంత్ర పోరాటంలో ఆఖరి ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమమని దాంతోనే మన దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు.రెండో ప్రపంచ యుద్ధ సమయంలో భారత దేశం కూడా బ్రిటన్ కి సహాయం చేస్తుంది అని బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనను వ్యతిరేకిస్తూ మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు.నాడు బ్రిటిష్ పాలన ఏ విదంగా కొనసాగిందో అదే దిశగా నేడు భారత దేశంలో బీజేపీ పాలన కొనసాగిస్తుందన్నారు. దేశంలోని వనరులను బ్రిటిష్ వారు దోచుకొని వెళ్ళిపోతే,రాజ్యాంగ హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు.స్వాతంత్ర్య ఉద్యమానికి బీజేపీ కి ఎలాంటి సంబంధం లేదన్నారు.బీజేపీ మత విద్వేషాలు సృష్టించి దేశంలో అశాంతిని నేలకొల్పి తద్వారా మరోసారి అధికారంలోకి రావాలని మోడీ ఆలోచిస్తున్నారు.2029 ఎన్నికల్లో బీజేపీ కి ఓటమి తప్పదన్నారు.ఓట్ చోరి నినాదంతో రాహుల్ గాంధీ ఉద్యమాన్ని చేయాలన్నారు.రాహుల్ గాంధీకి కాంగ్రెస్ శ్రేణులు అండగా ఉన్నామన్నారు.ఈ దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ నస్పూర్ చైర్మెన్ సురిమిళ్ళ వేణు,మాజీ వైస్ చైర్మెన్ సల్ల మహేష్,లక్షెట్టిపేట్ టౌన్ అధ్యక్షులు ఆరిఫ్, నాయకులు రామగిరి బాణేష్,పుస్కూరి శ్రీనివాస్ రావు,ఖలీద్,ఒడ్డె రాజమౌళి, మోటపలుకుల గురువయ్య,సంజయ్ రావు, కిషన్,మల్లయ్య,నరిగె నరేష్,వెంకటేష్, తాజుద్దీన్,సాయి,రమేష్ నాయక్,జక్కుల కుమార్,రాజన్న,మల్లేష్,సత్యనారాయణ, కిష్టయ్య,తిరుపతి,శంకర్ రావు,మంచిర్యాల నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిదులు, యువజన,బీసీ,ఎస్సి,మైనార్టీ,ఎన్ ఎస్ యూ ఐ,అనుబంధ సంఘ నాయకులు,కార్యకర్తలు పాల్గొనగలరు.

## కన్నుల పండుగగా హెూమం, యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం

**కాగజ్ నగర్ , ఆగస్టు 9, సూర్య మేజర్ న్యూస్ :**

కొముర౦ భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటీ హాలులో శనివారం రోజు రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని కాగజ్ నగర్ పట్టణ భవన కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి



కులబాంధవుల సామూహిక యజ్ఞోపవీత ధారణ మహెూత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున పద్మశాలి కులబాంధవులందరు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి, మార్కండేయ, ప్రత్యేక పూజా కార్యక్రమం, అభిషేకము, గాయత్రి హెూమం నిర్వహించి సామూహిక యజ్ఞోపవీత ధారణ వేడుకలు ఘణంగా జరుపుకున్నట్లు కాగజ్ నగర్ పట్టణ భవన నిర్మాహణ అధ్యక్షులు సిందం చంద్రయ్య రోజున తెలిపారు. ఈరోజు నిర్వహించిన పూజ, హెూమం కార్యక్రమంలో కంపెల్లి సుదర్శన్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి సదానందం, గుల్లపెల్లి నాగేశ్వరరావు,వడ్నాల వెంకన్న,గడదాసు మల్లయ్య, దుబ్బ శంకర్, నల్ల కనకయ్య, వనమాల రాములు, సిందం శ్రీనివాస్,అల్లి గురువయ్య, వనమాల బుచ్చయ్య, వనమాల కన్నయ్య, వనమాల రాజన్న ,భోగ వెంకటేశం, పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.

## గ్రామ పటేల్ అధ్వర్యంలో కోసు పటేల్ గూడలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**సిరికొండ ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలలోని సుంకిడి గ్రామపంచాయతీ పరిధిలోని కోసు పటేల్ గూడ గ్రామ పటేల్ అధ్వర్యంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని డోలు సన్నాయి వాయిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఏడూ రంగుల జెండా ఎగురవేశారు జై ఆదివాసీ అంటూ అందరూ గ్రామ పెద్దలు యూత్ యువకులు మహిళలు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజి,మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు కుమరం యాదవ్ రావ్, దేవరి కుమరం జంగుబాపు, మహాజన్ కోరెంగ వాగు, కార్భరి కుమరం కోసేరావ్, లక్ష్మణ్, కేశవ్ రావ్,లింబరావ్, పెందుర్ చందు, జంగు, మారుతి, శివకుమార్, రమేష్, సూర్యబాన్, శత్రుఘన్, జనార్దన్, లక్ష్మణ్, గ్రామ పెద్దలు యూత్ యువకులు మహిళలు యువతులు చిన్న పెద్దలు పాల్గొన్నారు.

## కొమరం భీం భావితరాలకు స్ఫూర్తి ప్రదాత

**సారంగాపూర్,ఆగస్టు 10,సూర్య మేజర్ న్యూస్**

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల



కేంద్రంలోని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు ఆయన సేవలను స్మరించుకున్నట్లు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురం భీం భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అని, గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, సీనియర్ నాయకులు మహిపాల్,జగదీష్,న్యాయవాది నవీన్, నారాయణరెడ్డి,మాజీ ఎంపిటిసి దాసరి లక్ష్మణ్, బట్టు భోజన్న,బొమ్మెడ సత్యం, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడె గజేందర్ ను కలిసిన గిర్నూర్ గ్రామ యాదవులు

**నేరడిగొండ ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం గిర్నూర్ యాదవ సంఘం సభ్యులు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. యాదవులు వాడే గజేందర్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గిర్నూర్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆడే గజేందర్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే యాదవ సంఘం భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. దీనికి ఆడే గజేందర్సానుకూలంగా స్పందించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆడ గజేందర్ ను కలిసిన వారిలో జక్కుల గంగయ్య, గొర్ల నాగు రమేష్, బండి వర్ మహేందర్, లక్కం నారాయణ,గొల్ల వెంకటేష్, రేఖ సతీష్, రేఖ శ్రీనివాస్, ఎల్కు శ్రీనివాస్ జంగిడి చంద్రశేఖర్,గొల్ల నాగు లక్ష్మణ్, మేకల శ్రీకర్కాగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్క పెల్లి లక్ష్మణ్, ఎండి సద్దాం, తదితరులు ఉన్నారు.

## మళ్లీ కారులో ఎక్కిన దేవాపూర్ వాసులు

**తలమడుగు ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్:**

మాజీ జెడ్పిటిసి ఆఫీస్‌కి మాయ మాటలు చెప్పి పిలిచి బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పటం సిగ్గుచేటని బోథ్ అధికార ప్రతినిధి మోటే కిరణ్ కుమార్ అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ తో పాటు కొంతమంది కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెసులో చేరడాన్ని విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల శాఖ తీవ్రంగా ఖండించారు. బోథ్ అధికార ప్రతినిధి కిరణ్



కుమార్ మాట్లాడుతూ రోడ్లు ఇస్తాం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అదిలాబాదుకి పిలిపించుకొని కాంగ్రెస్ కండువాలు బలవంతంగా కప్పడం సరికాదని ఇకనైనా మానుకోవాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ ను ఓడించి బిఆర్ఎస్ జండాను పాతుతామని అన్నారు. తిరిగి పార్టీలోకి వచ్చిన వారిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేష్, అబ్దుల్లా, అభిరామ్ రెడ్డి, తిరుమల గౌడ్, సంతోష్, నవీన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సిరికొండలో ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేడుకలు

## - సంప్రదాయంతో డోలు సన్నాయి వాయిస్తూ భారీ ర్యాలీతో ఆదివాసీలు

**సిరికొండ, ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్**

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు సిరికొండ మండల కేంద్రంలో శనివారం భారీ ర్యాలీతో ఆదివాసీలు తమ సంస్కృతి సాంప్రదాయం ప్రకారం డోలు సన్నాయి వాయిస్తూ కుమరం భీంచౌక్ వద్ద ఆదివాసీ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు ,అధికారులు 52 గ్రామాల పటేల్‌లు, దేవరిలు మహజన్లు ,సార్మేడిలు ,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి, అదివాసి రంగు రంగుల జెండా ఎగురవేశారు. జై ఆదివాసీ జై కుంరం భీం జై దుర్గా వతి రాణి జై బీర్సముండా అంటూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9 న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ ప్రపంచం దినోత్సవం నిర్వహించడం జరిగింది. 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించింది. అంతర్జాతీయ ఆదివాసీ



దినోత్సవం 1982 ఆగస్టు 9 న అటవీ వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసీ కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితి కమిటీ కోరగా అదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపింది. ఈ కమిటీ 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీ సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9 న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు కుమరం యాదవ్ రావ్,కుమరం భీం ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు కోట్నాక్ పాందు, రీమ్మ సార్మేడి అమృత్ రావ్, మాజీ సర్పంచులు రఘురాం,పెందుర్ అనిల్ కుమార్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెందుర్ మహేంద్ర, సిడం నాగోరావ్,



మాహదు,భారీక్ రావ్ మేస్రం నాగేష్,బాదు, దత్తు, షేక్ ఇమామ్, రంజాన్, లక్ష్మణ్, షేక్ ఇమామ్, బోయిన్ వాడ్ అమోల్, వివిధ గ్రామాల పటేల్లు దేవరిలు, మహజన్లు, సార్మేడిలు, వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు సర్పంచులు ఉపసర్పంచ్లు ఎంపిటిసిలు ఆదివాసీ విద్యార్థి సంఘం యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదివాసి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

**తలమడుగు ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్:**

ఆదివాసి హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు జంగాల పోచ్చన్న అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోనీ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో శనివారం ఆదివాసి బెబ్బులి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల ఝరి, పున్నపుడ, ఉమ్రి, కప్పర్దేవి ఆయా గ్రామాలలో జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు పొచ్చన్న మాట్లాడుతూ ఆదివాసీలకు ముఖ్యంగా కావలసిన విద్యా, వైద్యం ఇతర వసతులపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఆదివాసీల



అభివృద్ధికై కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు భుజంగరావు, అశోక్, జ్ఞానేశ్వర్, పటేల్ ధర్మ, నరేందర్, భీంరవు, ప్రభాకర్ గ్రామస్తులు గంగన్న, చిన్నన్న, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**కాసిపేట, ఆగస్టు 9, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మోడల్



స్కూల్ దగ్గర ఉన్న జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసులు మాట్లాడుతూ ఆదివాసుల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని, 1/70, పీసా చట్టాలను అమలు చేయడం లేదని, ఆదివాసి ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు లేవని, విద్య, వైద్యం, మంచినీరు, రోడ్డు సౌకర్యాలు లేక ఆదివాసులు ఇబ్బందులకు గురవుతున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సోయం శంకర్, సోనేరావు, అనంతరావు, కనక వంశీకృష్ణ, గణపతి, శేఖర్, శ్రీనివాస్, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గద్దెరగాడి పద్మావతి కాలానిలో 13 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం

## - పోలీసు సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి త్వరలోనే దొంగలను పట్టుకుంటాం - ఎస్ఐ జి రాజశేఖర్

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 09, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరగాడి ఏరియాలో గల పద్మావతి కాలానిలో ఒక ఇంట్లో 13 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు. దొంగతనంకు గురి అయిన బంగారు ఆభరణాల విలువ సుమారుగా 2,86,000/- రూపాయల వరకు ఉంటుంది. రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపిన కథనం ప్రకారం భూపాలపల్లిలో సింగరేణి ఉద్యోగం చేసే మేకల రాజయ్య అను వ్యక్తి రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గద్దెరగాడిలోని పద్మావతి కాలనీలో కొత్త ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నాడని, నిన్న శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఉన్నందున, భూపాలపల్లి నుండి కుటుంబ సమేతంగా కొత్త ఇంటికి వచ్చి పూజ తర్వాత రాత్రి సుమారు 11:00 గంటలకు అందరు పడుకొని నిద్రపోయామని, మరుసటి రోజు ఉదయం సుమారుగా 03:00 గంటలకు నిద్రలేచి చూసే సరికి ఇంటిలోని వస్తువులు చిందరవందరగా పడవేసి ఉన్నాయని,నిద్రపోయే ముందు బ్యాగులో పెట్టినటువంటి 13 తులాల బంగారు ఆభరణాలు కనపడలేదని,వాటి విలువ 2,86,000/- వరకు ఉంటుందని బాధితుడు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి అధికారుల ఉత్తర్వుల ప్రకారం దొంగలను పట్టుకునేందుకు గాను సమీపంలో గల సి సి - కెమెరాలను పరిశీలించడం జరుగుతుందని, పోలీసు సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై జి రాజశేఖర్ అన్నారు.

## అడెల్లి నందనవనంలో ఘనంగా వృక్షాబంధన్ కార్యక్రమం

**సారంగాపూర్,ఆగస్టు 10,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని అడెల్లి నందనవనంలో రాఖీ పండగను పురస్కరించుకొని వృక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల అటవీ ఉపక్షేత్రధికారి నాజిర్ ఖాన్ తెలిపారు.రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో చెట్లకు రాఖీలను



కట్టించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సారంగాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది మాట్లాడుతూ మానవ మానగడకు చెట్లను పరిరక్షించడం ముఖ్యమని,చెట్ల పరిరక్షణకు అందరూ తోడ్పడాలని అయన తెలిపారు.అటవీశాఖ ఆధ్వర్యంలో వృక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోఅటవీశాఖ అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మందమర్రి, ఆగస్టు 9, సూర్య మేజర్ న్యూస్.**

జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే బి-1 క్యాంప్ కార్యాలయంలో శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ ఆవిర్భావ సంబురాలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో యూత్ కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకం అన్నారు. 1960 ఆగస్టు 9 న యువజన కాంగ్రెస్ ఆవిర్భవించిందని నాటి నుండి నేటివరకు యువ నాయకులు సమాజాభి వృద్ధిలో, దేశాభివృద్ధిలో,చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు. నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కీలక పాత్ర పోషించి యువ నాయకుడు గడ్డం వంశీ పార్లమెంట్ సభ్యుడుగా విజయం సాధించడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ముందుండి పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బియ్యపు రవికిరణ్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జావీద్ ఖాన్, చిప్పకుర్తి శశిధర్, బియ్యపు రవికిరణ్, ఒజ్జ గణేష్, సురేందర్, తౌసిఫ్, సాయి, కిరణ్, మహేష్, సతీష్, చింటూ, సాజన్, తరుణ్, వేణు, రాజేష్, వెంకటేష్, యాసిన్, మణిదీప్, విజయ్, సోహెల్, బన్నీ, యువ నాయకులు పాల్గొన్నారు.

# భీమారం ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో చెట్ల బహిరంగ వేలం

**భీమారం,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా భీమారంలోని ఐటిడిఎ ఉద్యాన నర్సరీలోని వివిధ రకాల చెట్లను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి ఖుష్బూ గుప్తా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నర్సరీని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీస్కుంటున్నామని దీనిలో భాగంగా మామిడి, సపోటా చెట్లను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు.మామిడి, సపోటా చెట్ల తో పాటు వెదురు, సరుగుడు, దుర్సినం, అశోక, తుమ్మ, ఆయిల్ పామ్, వేప, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటానికి ఆగష్టు 13 నాడు భీమారం ఉద్యాన నర్సరీలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల రైతులు, వ్యాపారస్తులు, వ్యక్తులు ఆగష్టు 13 వ తేదీన వెనక్కి తిరిగి చెల్లింపని రూ. 3,000/- దారావత్తు కట్టి వేలంలో పాల్గొనాలని కోరారు.మరిన్ని వివరాలకు భీమారం ఉద్యాన నర్సరీ సాంకేతిక అధికారి బి.రాజేంద్ర ప్రసాద్‌ని (97033 33111) సంప్రదించాలని తెలిపారు.



# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ ఏరియా జిఎం జి దేవేందర్

**మందమర్రి, ఆగస్టు 9, సూర్య మేజర్ న్యూస్.**

అక్కా తమ్ముళ్ళు, అన్నా చెల్లెళ్ల ఆత్మీయ మధురానుబంధమే రక్షాబంధన్ అని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ కోరారు. శనివారం జిఎం కార్యాలయం మహిళా ఉద్యోగులు జిఎం ఛాంబర్లో జిఎం కు కార్యాలయ మహిళా ఉద్యోగులు రాఖీలు కట్టి రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రాఖీ పండగ అని,అనుబంధాలకు ప్రతీకగా జరుపుకునే రక్షా బంధన్ వేడుకలను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకొని ఆత్మీయానురాగాలను పెంపొందించాలని అన్నారు. అమ్మలోని మొదటి అక్షరం అ, నాన్నలోని రెండో అక్షరంని కలిపి దేవుడి ఇచ్చిన బంధమే అన్నఅని అమ్మలోని ఆప్యాయత, నాన్న లోని బాధ్యతను తీసుకునే అన్న జీవితాంతం సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరీ మణి సోదరుని మణికట్టుకు కట్టే రక్ష అని అన్నారు. సోదర సోదరీ మణులు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగే రాఖీ అని, సోదరీ జీవితానికి సోదరుడు ఎప్పుడూ రక్షగా ఉంటాను అని మాట ఇచ్చే రక్షా బంధన్ అని అన్నారు. కుల మతాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పండగ అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారా యణ, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సివిల్ ఎస్ఇ రాము, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, జిఎం కార్యాలయ పిట్ సెక్రటరీ గీతిక, కార్యాలయ మహిళ ఉద్యోగినులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 09, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ సీపీఐ పార్టీ పట్టణ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి శ్రీనివాస్ తండ్రి రాయలింగు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలో రాయలింగు భౌతిక కాయాన్ని ఆదివారం ఉదయం సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.